
సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, గరటయ్య


వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి


మార్టూరులో రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆమంచి

వేడుకగా జననేత జగనన్న జన్మదినం


బల్లికురవలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న ప్రసాదరెడ్డి


మేదరమెట్లలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


యద్దనపూడి ఎస్సీ కాలనీలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రజనీ

- వాడవాడలా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు
- కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలతో పండుగ వాతావరణం
- పాల్గొన్న చీరాల ఎమ్మెల్యే కరణం, ఎమ్మెల్సీ సునీత, శాప్‌నెట్ ఛైర్మన్ కృష్ణచైతన్య, నియోజకవర్గ ఇన్‌చార్జులు ఆమంచి, హనిమిరెడ్డి

చీరాల/చీరాల టౌన్: జననేత సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీరాల, అద్దంకి, పర్చూరు నియోకవర్గాల్లో గ్రామగ్రామానా పండుగ వాతావరణం నెలకొంది. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన సీఎం జగన్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని చెప్పడానికి జగన్ పుట్టిన రోజు వేడుకలు సాక్షంగా నిలిచాయి. చిన్నపెద్దా, ముసలి ముతక, యువత అన్న తేడా లేకుండా అందరూ సీఎం జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరలా సీఎం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు తెలిపారు.

■ రాష్ట్ర ప్రజలందరి దీవెనలతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిండునూరేళ్ల ప్రజాసేవలో తండ్రిని మించిన తనయుడుగా ఎదగాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ మైదానంలో ఎమ్మెల్యే కరణం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ పాస్టర్లతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అలానే గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆరు వేల మంది పేద మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చీరాల ఆర్డీవో పి.సరోజిని, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, పార్టీ పట్టణాధ్యక్షుడు కొండ్రుబాబ్జి, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాల జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

■ రాష్ట్రాన్ని అన్నీరంగాల్లో ముందంజలో పయనించేలా ప్రణాళికాబద్ధంగా పరిపాలన చేస్తున్న సీఎం జగన్ నిండునూరేళ్లు ఆనందంగా జీవించాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత ఆకాంక్షించారు. గురువారం కొత్తపేటలోని ఎమ్మెల్సీ నివాసం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజును పుస్కరించుకుని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రూప సుమ, ఆదినారాయణ, రత్నప్రకాష్, బ్రహ్మం, గిరిధర్, శ్రీను తదితరులు ఉన్నారు.

సీఎం జగనన్నకు కానుకగా అద్దంకి సీటు..

అద్దంకి/అద్దంకి రూరల్/జే.పంగులూరు/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లు సాధించి సీఎంగా జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి ఎస్సీ సెల్ నాయకుడు పూనూరి నరేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేతో నైనా టీడీపీలో మరెవరితోనైనా పోటీకి సిద్ధమని సవాల్ విసిరారు. ప్రతి నాయకుడు, కార్యకర్త అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. తరువాత నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు దేశపద్మేశ్, కే అనంత లక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ జే ఈశ్వరమ్మ, బాపట్ల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జజ్జర ఆనందరావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బీవీకే రెడ్డి, బ్రాహ్మణ సంఘ నాయకుడు జే హనుమంతరావు, చిన్ని శ్రీమన్నారాయణ, నాయకుడు జువ్వి రాము, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ బాజీ వలి, కే భువనేశ్వరి, నరసింహ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ నర్రావుల కొండలు, కౌన్సిలర్ విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా బంగ్లాలో భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం హనిమిరెడ్డి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బంగ్లాలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శింగరకొండ దేవస్థాన మాజీ అధ్యక్షుడు కోట శ్రీనివాస కుమార్, ఇస్తర్ల వెంకట్రావు, చైతన్య కిషోర్, గూడా శ్రీనివాసరెడ్డి, జంపు హరిబాబు, ఈదా శ్రీనివాసరెడ్డి, స్వయంపు హనుమంతరావు, జే యలమందరావు, కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం

సీఎం జగన్‌పై నమ్మకం ఉంది..

సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై తనకు పూర్తి నమ్మకం ఉందని తనకు చివరి నిమిషంలోనైనా స్థానం కల్పిస్తారని, మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణచైతన్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన, సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మాజీ ఎమ్మెల్యే బీసీహెచ్ గరటయ్య, మండల కన్వీనర్లు జ్యోతి హనుమంతరావు, శ్రీనివాసరెడ్డి, మస్తాన్‌రావు, వైస్‌చైర్మన్ పద్మేష్, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ బల్లికురవలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాద్‌రెడ్డి సీఎం జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు విప్పల అయ్యప్పరెడ్డి, వల్లాపల్లి సొసైటి అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, స్థానిక నేతలు కట్టా సుధాకర్, ఏల్చూరి రవీంద్ర, ఈర్తినేని పెద్దన్న, మాదాల శివన్నారాయణ, తన్నీరు విష్ణు, విప్పల చిననాసరరెడ్డి పాల్గొన్నారు.

■ మేదరమెట్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడులను నిర్వహించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వై.రత్నారెడ్డి, మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, నాయకులు, పార్టీ శ్రేణులు, వైఎస్ అభిమానులు పాల్గొన్నారు.

■ పంగులూరు బస్టాండ్ సెంటర్‌లో మండల నాయకుడు స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగబోయిన తిరుపతయ్య, రాయిణి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, బాచిన వినయ్, బొల్లా పోలయ్య, ముప్పనేని శ్రీనివాసరావు, తల్లపనేని శ్రీనివాసరావు, బాజీ, జాఫర్, భాను, సుబ్బారెడ్డి, రామాంజినేయలు, రాంబాబు, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి..

పర్చూరు (చినగంజాం)/మార్టూరు/యద్దనపూడి/కారంచేడు: రాష్ట్రానికి మేలు చేసే వైఎస్ జగన్ మోహనరెడ్డి లాంటి వ్యక్తి మరోసారి సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణ మోహన్ పేర్కొన్నారు. గురువారం సీఎం జగన్ జన్మదిన వేడుకలు మార్టూరులో ఆమంచి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు 36 మంది రక్తదానం చేశారు. అనంతరం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 175 మంది 8 వ తరగతి విద్యార్థులకు ఆమంచి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, మండలంలోని పలు గ్రామాల నుంచి తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మార్టూరు స్థానిక వెంకయ్య ఆశ్రమంలో పార్టీ నాయకులు వృద్ధులకు అన్నదానం చేశారు. కోలలపూడి ఎస్సీ కాలనీలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ పర్చూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి అభిమానులు, కార్యకర్తల సమక్షంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. యద్దనపూడి ఎంపీపీ పులగం రజని, పర్చూరు వైస్ ఎంపీపీ వీరయ్య, కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, కేక్ కట్ చేసి సీఎం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యద్దనపూడి హరిప్రసాద్, కారంచేడు మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ బుల్లిబాబు, ఎం జగన్నాథం, ఏలికా సుబ్బారావు, బత్తుల కృష్ణ, కొల్లాటి ఏడుకొండలు, బిల్లాలి డేవిడ్, సీనియర్ నాయకుడు బుల్లిబ్బాయి, మున్నంగి వీరయ్య, కాళహస్తి కృష్ణమూర్తి, వల్లభరెడ్డి, రామకృష్టారెడ్డి, దాసరి వెంకటరావు, రవితేజ, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు,

■ చినగంజాం మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కొత్త పాలెం పంచాయతీలో బాగ్యనగర్, రామచంద్ర నగర్‌లలో సీఎం జన్మదిన కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. చినగంజాం పంచాయతీ పరిధిలో వైస్ ఎంపీపీ తుమ్మలపెంట ప్రసన్నకుమారి, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 60 మంది రిక్షా కార్మికులకు కండువాలు పంచి పెట్టారు. రాజుబంగారుపాలెం సచివాలయం పరిధిలో సిబ్బంది జీతం పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

■ యద్దనపూడి ఎస్సీ కాలనీలో ఎంపీపీ పులగం రజనీ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐమాల శ్యాంసన్, మున్నంగి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు. చిమటవారిపాలెంలో సర్పంచ్ గనిపిశెట్టి వెంకట్రావు, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీపీ మువ్వల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు చుండి లక్ష్మినారాయణమ్మ, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్ , సర్పంచ్ పల్లె పోగు అన్నమ్మ, పూనూరులో సర్పంచ్ మేకా సుధాకర్, యద్దనపూడి సెంటర్‌లో రావూరి వేణుబాబు, సర్పంచ్ వల్లేరు రేణుక ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.


పంగులూరులో కేక్ కట్‌చేస్తున్న హనుమంతురావు


అద్దంకిలో హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


పర్చూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఆనందకుమారి


చినగంజాంలో కేక్ కట్ చేస్తున్న మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి



చీరాలలో వేడుకలకు హాజరైన నియోజకవర్గ ప్రజలు, నాయకులు

క్లుప్తంగా

పంటనష్ట జాబితా సరిచూసుకోవాలి

కారంచేడు: తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతన్నల జాబితాలను ఆర్‌బీకేల వద్ద సరిచూసుకోవాలని పర్చూరు ఏడీఏ ఎస్ మోహన్ రావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణ గ్రామాల్లోని ఆర్‌బీకేల వద్ద ఏర్పాటు చేసిన జాబితా వివరాలను ఆయన పరిశీలించారు. మండలంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలోని 12 ఆర్‌బీకేల వద్ద సుమారు 5000 మంది రైతులకు సంబంధించిన 4500ల హెక్టార్ల పంటల నష్టం జాబితాలు ప్రదర్శించామన్నారు. వీటిలో వరి, పొగాకు, మిరప పంటలకు చెందిన రైతుల వివరాలు, పేర్లున్నాయన్నారు. జాబితాలను పరిశీలించుకున్న రైతులు ఈ నెల 22వ తేదీ లోగా అభ్యంతరాలుంటే ఆర్‌బీకే సిబ్బందికి తెలపాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడాలి మోహనకృష్ణ, వీఆర్‌ఓలు, ఆర్‌బీకేల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం


మాట్లాడుతున్న బీరక సురేంద్ర

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ నిలకంఠాపురంలో గల అనాథ వృద్ధ శరణాలయంలోని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఆధ్వర్యంలో వృద్ధులకు గురువారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు గుత్తి విశ్వేశ్వరరావు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి జానా గణేష్, మాచర్ల గౌరి, శంకర్, కామిశెట్టి శ్రీనివాస రావు, పేరక మల్లేశ్వరరావు, శ్రీనివాస్‌వావు, బీ శ్రీనివాసరావు, వెంకటస్వామి రెడ్డి, హేమంత్, గుంటూరు బ్రహ్మం, బీ శివ, సుబ్బారావు, పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సీఎం జగన్ కృషి అమోఘం

చీరాల: విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుంది.. పిల్లలకు మనమిచ్చే నిజమైన ఆస్తి విద్యే అని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ట్యాబ్‌ల పంపిణీని గురువారం పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కరణం ట్యాబ్‌లు అందించి మాట్లాడారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యం అందరికి అందాలనే సంకల్పంతో పెనుమార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఉన్నత చదువులు ఉచితంగా అందించడం, బైజ్యూస్ సాఫ్ట్‌వేర్‌తో విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పించి పిల్లలను గొప్పవారిగా తీర్చిదిద్దుతున్నారన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ జైసన్‌బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎం.రాములు, ఎం.లలిత, ఎంఈవో సుబ్రమణ్యం, స్కూల్ హెచ్ఎం సాల్మన్‌రాజ్, పార్టీ నాయకులు, తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బల్లికురవ/అద్దంకి రూరల్: ఆంగ్ల బోధనతోపాటు 8వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, నాడునేడుతో పాఠశాల రూపురేఖలు మార్చిందని ఎఈవో 2 కె. రమేష్‌బాబు అన్నారు. గురువారం కొణిదెన ఉప్పమాగులూరు. కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ; కొప్పరపాడు, వైదన ఉన్నత పాఠశాలల్లోని 270 మందికి ట్యాబ్‌లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, టి రామాంజనేయులు, కెబీ వెంకటేశ్వరరావు, ఏడు కొండలు, పీ. రామాంజనేయులు, కె. హనుమంతరావు, వీ. శ్రీనివాసరావు, మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం

■ అద్దంకి మండలంలోని ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ అవిశెన జ్యోతి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో 1,2 గంగాధర్, సుధాకరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారంచేడు/మార్టూరు /చినగంజాం: మార్టూరు జెడ్పీ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణ మోహన్ పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కారంచేడు మండలంలోని కుంకలమర్రు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్యాబ్‌లను జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, పర్చూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జువ్వా శివరామ్‌ప్రసాద్, గ్రామ సర్పంచ్ ఈదర సౌందర్య, ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా రత్నకుమారి, ఎంఈవో మొలబంటి వెంకటేశ్వర్లు, హెచ్ఎం కే పద్మావతి పాల్గొన్నారు.


మార్టూరులో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆమంచి

■ ఇంకొల్లు జెడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 113 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు, పాఠశాల హెచ్ఎం జీ శ్రీనివాసరావు అధ్యక్షతన, ఎంపీపీ బండారు అనూష, సర్పంచ్ యేజర్ల ప్రసన్నలు ముఖ్య అతిథులుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓలు వీవీ రాఘవరావు, వీశ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు టీ ఆదినారాయణ, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

■ పర్చూరు మండలం నాగులపాలెంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో మండలంలోని 280 మంది విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ఏసర్ కంపెనీ ట్యాబ్‌లను అందించినట్లు పర్చూరు ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వరాణి, ఎంఈఓలు సత్యనారాయణ, వెంకటరామయ్య, ఎంపీపీ మేకా ఆనందకుమారి, వైస్ ఎంపీపీ వీరయ్య, మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్, హెచ్ఎం ఈదర రాజశేఖర్, బజ్జసురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కొనదెనలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈవో


కుంకలమర్రులో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న శివరామ్‌ప్రసాద్, ఎంఈవో


ఇంకొల్లులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనూష

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

అద్దంకి: పట్టణంలోని సత్రంబడిలో గురువారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో బూదాటి సుధాకరరావు హాజరయ్యారు. సభకు హెచ్ఎం ఈ రామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా బొమ్మనంపాడు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చుండీ శ్రీనివాసమూర్తి భవిత కేంద్రంలోని ఐదుగురు విద్యార్థులకు, ముగ్గురు ఉపాధ్యాయులకు మొత్తం 8 శ్యామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. గురకాయపాలెం జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఈవో పంపిణీ చేశారు.

పాపులను రక్షించేందుకు క్రీస్తు జననం

ఇంకొల్లు (చినగంజాం): పాపులను రక్షించేందుకు ఏసు లోకానికి వచ్చాడని అందరూ ఏసుమార్గంలో నడవాలని పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ క్రైస్తవ సోదరులకు పిలుపునిచ్చారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఇంకొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ప్రథమ ఐక్య క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అందరూ దాన గుణాన్ని కలిగి ఉండాలని, ఘర్షణల వలన నష్టం జరుగుకుందని వాటిని త్యజించాలని ఆయన కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్‌లను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్రదర్ పాల్ ఇమ్మానియేల్, మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, నీరుకట్టు వాసుబాబు, ముప్పాళ్ల రాఘవయ్య, షేక్ బాబుల్లా, నూతలపాటి బలరాం, పాదర్తి ప్రకాష్, గోపతోటి బాబురావు, షేక్ ఉమ్రాన్, అలీ, జువ్వా శివరాం ప్రసాద్, అడపా సుధాకరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, జంగా అనిల్, గాదె సురేష్, సన్నీ, బాగ్యారావు, కే బాబురావు, కురాకుల ఇస్సాక్, కట్టె ప్రభుదాసు పాల్గొన్నారు.